తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
27 జూన్ 2024

పేజీలు : 08




Follow :

# అస్తవ్యస్తంగా రోడ్డు పనులు



**ప్రయాణం సాఫీగా సాగాలంటే అనుకూలమైన రహదారులు ఉండాలి. ప్రమాదాలకు తావు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలి. ప్రధాన పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి రహదారుల నిర్మాణాలు చేపడుతోంది. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవంతో వాహన చోదకులు నానా అగచాట్లు పడుతున్నారు. కాటారం మండలకేంద్రం నుండి పెద్దపెల్లి వెళ్లే రూటులో 7.1/2 కిలోమీటర్ల వరకు తారు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.32 కోట్లు వెచ్చించింది. కాగా కల్వర్టుల వద్ద, రోడ్డు నిర్మాణాల పనుల వద్ద ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయలేదు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయి. కాటారం మండలానికి కీలకంగా ఉన్న ఈ రహదారి నిర్మాణంలో పర్యవేక్షణ కొరవడిందని వాహనచోదకులు వాపోతున్నారు. రోడ్డు పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు..**

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**

- **ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**
- **నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్**
- **పట్టించుకోని అధికారులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం నుండి పెద్దపల్లి వెళ్లే దారిలో నిర్వహిస్తున్న రోడ్డు పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. కాటారం మండల కేంద్రం నుండి పెద్దపల్లి రూటులో 7.5 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గాను రూ.48 కోట్ల అంచనాతో రూ.32 కోట్లు మంజూరు అయ్యాయి. అందులో మూడు వంతెనలు నిర్మించాల్సి ఉంది. అయితే ఈ రోడ్డు పనులను మూడు బిట్లుగా విభజించారు. ఇటీవలె కాంట్రాక్టర్ కాటారం మండల కేంద్రం శివారు నుండి రోడ్డును యంత్రాలతో తవ్వకాలు చేపట్టారు. కాగా పనులు నిబంధనలను అనుసరించి చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డు పనులు సరిగా లేక వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా రోడ్డుపై ముందు వెళ్లే వాహనాలతో దుమ్ము లేస్తుండడంతో వెనుక వచ్చే వాహనాలకు దారి కనిపించకుండా పోతుంది. ద్విచక్ర వాహనదారులు కళ్ళు మూసుకొని వాహనాలను నడపాల్సి వస్తుంది. నిత్యం ఈ రహదారి వెంట వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోననే నెపంతో భయం భయంగా ముందుకు సాగుతున్నారు. ఎప్పటికప్పుడు రోడ్డుపై దుమ్ము లేవకుండా చూడాల్సిన కాంట్రాక్టర్ అవేమీ పట్టించుకోకుండా నామమాత్రంగా ఒకసారి నీళ్లు పట్టి వదిలేయడంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ మిగతా 2లో..

# మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి, జూన్ 26 (జనం సాక్షి) :** మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం వద్ద గల జ్యోతి భా పూలే తెలంగాణ బిసి బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నుండి వరంగల్ మాంనూర్ గ్రామం వరకు నిర్వహించిన ర్యాలీను అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్ లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడతామని ఉద్యోగులు, ప్రజలు, యువకులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. జ్యోతి భా పూలే తెలంగాణ బిసి బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో " సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి" అనే అంశం పై ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చెడు అలవాట్లకు, ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యం పై ప్రభావం చూపించి, మనిషి ఆలోచన శక్తిని నాశనం చేసస్తాయని, ఆ ప్రభావంలో మనిషి విచక్షణ కోల్పోయి పలు నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతారని తెలిపారు.విద్యార్థి దశ నుంచే ఏ ఆశయంతో నైతే మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల వర్గాలను ఉన్నత స్థాయిలో నిలపాలని ఆశించారో, ఆ విధంగా చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండి సమాజంలో కూడా చైతన్యం కల్పించాలని కోరారు.ఆయుస్సును హరించే ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉంటూ, మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా చదువుపై దృష్టిసారించి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని కలెక్టర్ కోరారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్ణయించేది విద్యార్థులేయని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులేస్తూ ముందుకు సాగాలన్నారు.ఎవరైనా చెడుఅలవాట్లకు బానిసలైతే సంబంధిత అధికారుల దృష్టికి ఖచ్చితంగా తీసుకువెళ్లాలన్నారు.డిసిపి రవీందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం కానీ, వాటిని రవాణా చేయడం కానీ నేరమని, అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి హైమావతి, మామునుర్ ఏసిపి తిరుపతి రావు, టాస్కోఫ్బర్స్ సి ఐ రాజు, జ్యోతిభా పూలే పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు

- **ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలు**
- **పుస్తకాలు,యూనిఫాంల పేరుతో దోపిడీ**
- **తోకల పేరుతో తల్లిదండ్రులను మోసం**
- **చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**



**నస్పూర్, జూన్ 26, (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు అతిక్రమించి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారు. తమ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉన్నాయని టెక్నో, ఒలంపియాడ్,సీ బ్యాచ్ లాంటి తోకలను తగలించి తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల్లో ఫిజులు వసూలు చేస్తున్నారు. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాల పేరుతో వారే విక్రయించడం, అనుబంధ షాప్ లలోనే విక్రయాలు కొనసాగించడం చేస్తూ ఆధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారనే ప్రచారం నడుస్తున్నా అధికారులు మాత్రం అటువైపు చూడడానికి కూడా వెనకాడుతున్నరు.ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పాఠశాలలు నడపడానికి అనుమతులు తీసుకున్నా, వాటిని తుంగలో తొక్కి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు.

**నిబంధనలు ఎక్కడ?**

అనుమతులు పొందిన ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలు,అనుమతుల వివరాలు,పేరంట్స్ కమిటి వివరాలు అన్ని బోర్డులు ఏర్పాటు చేయాలి,కానీ వాటిని పాటించకపోయినా అధికారులకు అందితే చాలు అనే విధంగా ఉంది.మంచిర్యాల జిల్లాలో ఎక్కడో ఒక చోట విద్యార్థి సంఘాల పేరిట అందోళనలు జరుగుతున్నా అధికారులకు పట్టడం లేదు.ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు ఇతర సామాగ్రి అమ్మరాదని, 25శాతం పేద విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని స్పష్టమైన నిబంధనలు ఉన్నా వాటి అమలు మాత్రం జరగడం లేదు.

**అడ్డగోలుగా ఫీజుల వసూలు**

ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజుల వసూలు చేస్తున్నా ఇటు విద్యార్థి సంఘాలు అటు అధికారులు మిగతా 2లో..

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**ములుగు ప్రతినిధి, జూన్ 26(జనంసాక్షి) :** ములుగు జిల్లాను మాదకద్ర వ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. బుదవారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, జిల్లా ఎస్పీ శభరీష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఏఎస్పి మహేష్ బాబా సాహెబ్ గీతే, లతో కలిసి జండా ఊపి



ప్రారంభించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో అధికారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్పి డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులతో మాదక ద్రవ్యాల గురించి చెడు వ్యసనాల గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల తమ తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ప్రేమ ఆప్యాయత నమ్మకమును మనం ఎప్పటికీ నిలుబెట్టుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు వారి జీవితాన్ని నాశనం చేసుకుంటూ ఉన్నారని విద్యార్థులకు ఇంకా ఎంతో భవిష్యత్తు ఉందని జీవితంలో వారు ఉన్నత శిఖరాలను అవరోధించాలని జీవితంలో అన్ని రంగాలలో ముందంజలో సాగాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమను తాము కాపాడుకుంటూ తమ చుట్టుపక్కల వారి జీవితాలను కూడా నిలబెట్టాలని తెలిపారు. మాధక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులలో, ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

## అస్తవ్యస్తంగా రోడ్డు పనులు..



ఇష్టారాజ్యంగా రోడ్డు పనులను నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు అనుగుణంగా రోడ్డు పనులు జరిగేలా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు

పట్టించుకోక పోవడంతో వారి ఇష్టారాజ్యంగా మారింది. తోకల పేరుతో వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. మంచిర్యాల పట్టణంలో చదువు కొనడం తప్ప చదువుకోవడం అనేది లేకుండా ఉంది.నర్సరీ కే 30వేల వరకు తీసుకుంటున్నారంటే వారి దోపిడి ముదు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది.

**వసూల్లకే పరిమిత మైన కొన్ని విద్యార్థి సంఘాలు**

విద్యార్థుల సమస్యలపై పోరాడవలసిన విద్యార్థి సంఘాలు వారి సంఘాల బలోపేతం పైనే దృష్టి నిలిపాయనే వాదన ఉంది.అక్కడక్కడ హడావుడి చేసే నాయకులు వారికి కావలసినవి అందినంక అటువైపు చూడరనే వాదన ఉంది.మంచిర్యాల పట్టణంలోని ఒక కార్పొరేట్ పాఠశాల విద్యార్థి సంఘాల నాయకులకు ప్రతి సంవత్సరం లక్షల్లోనే అందిస్తుందనే వాదన ఉంది. అనుమతులు ఉన్నయా అనే వాదన తప్ప ఫీజులపై వారు దృష్టి నిలపడం లేదని,పుస్తకాలు,యూనిఫాం పాఠశాలల్లో విక్రయిస్తున్నా విద్యార్థి సంఘాల నాయకులు పట్టించుకోక పోవడంలో అంతర్యమేంటని పలువురు చర్చించుకుంటున్నారు.కొంత మంది విద్యార్థి సంఘాల పేరుతో వసూల్లు చేయడం తప్ప ఏమీ లేదనే వాదన ఉంది.ఇప్పటికైన విద్యాశాఖ అధికారులలో చలనం వచ్చి పేద, మధ్యతరగతి తల్లిదండ్రులను అదుకోవాలని పలువురు కోరుతున్నారు.

**స్కూళ్ల దోపిడిని అరికట్టాలి : విద్యార్థి సంఘం నాయకుడు చిప్పకుర్తి శ్రీనివాస్**



విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న దోపిడిని అరికట్టాలి. పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పేరుతో విద్యార్థుల నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.స్కూల్ ఫీజులు కూడ అధికంగా తీసుకుంటున్నారు.విద్యాశాఖ అధికారులు దృష్టి నిలిపి ప్రైవేట్ పాఠశాలల దోపిడీని వెంటనే అరికట్టాలి.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- మత్తు పదార్థాలు చట్ట వ్యతిరేకం..
- ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల విక్రయం చట్టవ్యతిరేకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖారేలు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా, శిశు , వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బుధవారం నిర్వహించిన ర్యాలీని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ ముఖ్యకూడలిలో మానవహారం నిర్వహించి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖారేలు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాలలో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదన ధ్యేయంగా యువతకు మత్తుపదార్థాలు, చాక్లెట్లు తదితర తినుబండారాల రూపంలో అలవాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

**వ్యసనాలు జీవితాలను నాశనం చేస్తాయి: జిల్లా సివిల్ జడ్జి జయరాం రెడ్డి..**

చెడు వ్యసనాలు జీవితాలను నాశనం చేస్తాయని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా జడ్జి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మేరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ సూర శ్యామ్ ప్రసాద్, జాతీయ సేవ సంస్థ (ఎన్.ఎస్.ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్య, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగానే వైద్య కళాశాలలో పోస్టుల నియామకం

- జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



**ములుగు ప్రతినిధి, జూన్ 26(జనంసాక్షి) :** ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిద విభాగములలోని ఖాళీ పోస్టు లను పొరుగు సేవల (అవుట్ సోర్సింగ్) క్రింది నియామకం పారదర్శకంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నోటిఫికేషన్ నెంబర్ –02/2024, తేదీ 15.05.2024 ద్వారా తేది.17.05 2024 నుండి 22.05.2024 వరకు దరఖాస్తులు స్వీకరించడమైనది. ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ లను వెబ్ సైట్ https://mulugu.telangana.gov.in ఇప్పటి వరకు వచ్చిన అభ్యర్ధనలను ప్రిన్సిపాల్ చాంబర్, రూమ్ నెంబర్ 48, 1వ ఫ్లోర్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్– ములుగు నందు స్వీకరించడం జరిగినదని, పోస్టుల నియామకం కమిటి నిర్ణయం మేరకు పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.వదంతులు నమ్మ వద్దని,ఎవరికి డబ్బులు ఇచ్చి యువత మోసపోవద్దని ఆయన తెలిపారు. మెడికల్ కళాశాల లో పోస్టుల భర్తీ కై ఎవరైనా డబ్బులు అడిగిన, ఇతర అభ్యంతరాలు ఏమైన ఉన్న కలెక్టరేట్ లోని హెల్ లైన్ నెం. 1800 425 7109 కాల్ చేసి తెలియ చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## అంగన్వాడీ టీచర్లకు నూతన విద్యా విధానంపై శిక్షణ



**మహదేవపూర్ జూన్ 26 (జనం సాక్షి) :** మహదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సిడిపిఓ అయితరాధిక ఆధ్వర్యం లో బుధవారం అంగన్వాడి టీచర్లకు నూతన విద్యా విధానంపై రివైజ్డ్ సిలబస్ పై శిక్షణ మాస్టర్ ట్రైనర్స్ తో మూడు రోజులపాటు బోధనపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ ముఖ్య ఉద్దేశం పిల్లలకు అంగన్వాడి టీచర్లు బోధించే విద్య కథ ఆటపాటలు సృజనాత్మక వివిధ అంశాలపై ప్రదర్శన ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హైపర్ రాధిక సూపర్వైజర్ కే మమత పి అరుణ రమ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మహదేవపూర్, జూన్ 26 (జనంసాక్షి) :** ప్రాథమిక సహకార సంఘం సభ్యరాలు వాసం పద్మ. భర్త జనార్దన్ నీలంపల్లి గ్రామానికి చెందిన వాస్తవ్యురాలు గత కొద్ది రోజుల క్రితం పిడుగుపాటుతో మృతిచెందగా ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి కార్యవర్గ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన కుటుంబానికి సహకార సంఘం తరఫున రూ .5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి కార్యవర్గ సభ్యులు పీర్ల శ్రీనివాస్ .సిఓకేసి శ్రీనివాస్ సహకార సంఘం సీఈవో రాజబాబు.పలిమెల ఎంపీపీ కురుసం బుచక్క కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెల వెంకటస్వామి పీర్ల సమ్మయ్య పాల్గొన్నారు.

# ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలి

- అవసరమయ్యే వైద్య పరికరాల వివరాలు తెలియజేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** వైద్య సేవలకు అసరమయ్యే పరికరాలు, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు ప్రతి పాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వంద పడకల ఆసుపత్రి పర్యవేక్షకులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సదుపాయాలు, రోగి సహాయకుల కోసం మౌలిక వసతులపై హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ కుమార్ ను ఈ సందర్భంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వివిధ రకాల వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సైతం ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పోరేట్ హాస్పిటల్ కు ధీటుగా వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వైద్య సేవలకు వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని, వైద్య సేవలకు ప్రజలు ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లకుండా చూడాలని, అలాగే వందకు వంద శాతం ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వంద పడకల ఆసుపత్రి వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఈవీఎం, వివిపాట్ గోడౌన్ తనిఖీ..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఈవీఎం, వివిపాట్ గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వీవీ ప్యాట్, స్లిప్పులు, అడ్రస్ టాగ్స్, థర్మల్ పేపర్స్ తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ఫ్యాట్స్ గోడౌన్ వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలని జిల్లా చెప్పారు. ఈవీఎంలు, వీవీ ఫ్యాట్ లు పరిశీలించి, తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# కూలీలతో పని చేయించని ఇసుక క్వారీలను రద్దుచేయాలి

- జిల్లా కలెక్టర్ కు ప్రజా సంఘాల నాయకులు వినతి



**మహదేవపూర్ జూన్ 26 (జనంసాక్షి) :** కూలీలతో పని చేయించని ఇసుక క్వారీలను రద్దు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు అజ్మీర పుల్ సింగ్ ప్రజా సంఘాల నేతలతో కలిసి భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్కు రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో పేర్కొన్న మహదేవపూర్ పలివమెల మండలాలలోని ఇసుక క్వారీలను ప్రభుత్వం మాన్యువల్ పద్ధతిలో గోదావరి నుండి కూలీల ద్వారా ఇసుకను తీయుటకు అనుమతులు ఇచ్చింది కానీ ఇసుక టెండర్లు తగ్గించుకున్న గుత్తేదారులు మ్యాన్వెల్ పద్ధతిలో తీయకుండా యంత్రాల ద్వారా ఇసుకను గోదావరిఒడ్డుకు తరలిస్తూ లారీల ద్వారా రవాణా చేస్తున్నారని ప్రభుత్వ నిబంధనాలను ఉల్లంగిస్తున్న ఇసుక క్వారీలను రద్దు చేయాలని వారన్నారు. పంకెన1. పంకెన2 పలిమెల అంబటిపల్లి 2 అంబటిపల్లి 2. అంబటిపల్లి 3, అంబటి పల్లి 4 పెద్దంపేట క్వారీలలో భారీ యంత్రాల ద్వారా ఇసుకను తీయకుండా మాన్యువల్ పద్ధతిలో ఇసుకను తీసి ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలకు పని కల్పించే ఉద్దేశంతో గోదావరి నదిలో ఇసుక క్వారీలను ప్రభుత్వం మంజూరు చేసిందని అజ్మీర పూల్ సింగ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఆదివాసి హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మొరిగే కిరణ్ కుమార్ నాయక పోటీ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మహానాడు జిల్లా కోఆర్డినేటర్ బొబ్బిలి రాజు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం : ఏబీవీపీ

**బేల, జూన్ 25 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడ వార్ హరీష్ రెడ్డి అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం బేల మండల కేంద్రంలోని విద్యాసంస్థలు బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్కారు పాఠశాల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవో లను నియమించాలని, మెగా డీఎస్సీ ద్వారా 24 వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రేసు మనోజ్ రెడ్డి,రాపెల్లివార్ కృష్ణ,ప్రీతం, సాయి పాయల్,రాజు,సాయి చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్‌గా మారాలని పిలుపునిచ్చిన జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి



**ములుగు బ్యూరో, జూన్26(జనం సాక్షి):** మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున జిల్లా ఎస్పి డా. శబరిష్ ఆధ్వర్యంలో ములుగు ఏరియా హాస్పిటల్ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకరా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో గల వివిధ పాఠశాలలు కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్కూల్స్ కాలేజీలో డ్రగ్స్ ఉపయోగించినట్టు తెలిస్తే నిస్సందేహంగా పోలీసు వారికి సమాచారం అందించాలని సమాచారాన్ని అందించిన వారి వివరాలు అత్యంత గోప్యయంగా ఉంచబడతాయని రివార్డ్స్ అందజేయబడతాయని ఎస్పీ తెలియజేశారు. అందరూ కలిసి పని చేస్తే మాదకద్రవ్య రహిత సమాజంగా మార్చవచ్చునని ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఒక సైనికుని వలె పోరాడాలని కోరుతూ పోలీస్ శాఖకు సహకరించగలరని తెలియచేసారు.ఈ యొక్క కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, ఏటూర్ నాగారం ఎస్పీ మహేష్ గితే, జిల్లా వైద్యాధికారి అప్పయ్య,ములుగు డిఎస్పి రవీందర్,ములుగు సిఐ శంకర్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు, పస్రా ఎస్ఐ కమలాకర్, మంగపేట ఎస్ఐ సూరి,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం

## కన్నెపల్లి ఎస్సై గంగారాం

**భీమిని, జూన్ 26, (జనంసాక్షి) :** డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని అందిద్దాం అని కన్నెపల్లి ఎస్సై గంగారాం అన్నారు. బుధవారం అంతర్జాతీయ మారక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల కన్నెపల్లి హై స్కూల్ నుండి కన్నెపల్లి చౌరస్తా వరకు మారకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తామని, పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని అన్నారు. యువత ఎంతో మంచి భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాలలో పట్టణాలలో యువతి యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

# ఖానాపూర్ సిడిపిఓపై చర్యలు చేపట్టాలి

- టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్



**నిర్మల్ బ్యూరో, జూన్26 (జనంసాక్షి) :** ఖానాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ సరిత, సూపర్వైజర్లు చేసిన అవినీతి అక్రమాలపై వివిధ పత్రికల్లో వచ్చిన వార్త కథనాలపై స్పందించిన సిడిపిఓ అసత్య ఆరోపణలు, అక్రమ సంబంధాలు కట్టబెట్టిన సిడిపిఓ సరిత పై చర్యలు తీసుకోవాలని బుధవారం జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీకి టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో సిడిపిఓ అక్రమాలు, అవినీతిపై పూర్తి ఆధారాలతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య మాట్లాడుతూ చేసిన తప్పులను కపిపుచ్చేందుకు ఖానాపూర్ ప్రాజెక్ట్ అధికారి జర్నలిస్టును ఇష్ట రీతిన తిడుతూ, తప్పుడు ఆరోపణలు చేస్తూ, జర్నలిస్టును బ్లాక్మెయిల్ చేసే విధంగా వ్యవహరిస్తున్న సిడిపిఓ తీరుపై విచారణ జరిపి వాస్తవ వాస్తవాలను వెలికి తీసి చర్యలు చేపట్టాలని, లేదంటే రేపు ఆ మహిళా అధికారుల కే మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్న అధికారి పై చర్యలు చేపట్టకుంటే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని, కొందరు అధికారులు, రాజకీయాల అండాతో జర్నలిస్టు రాసే వార్తలన్నీ తప్పులు అంటూ అక్రమ సంబంధాలను అంట గడుతూ, మహిళా అధికారులు ఉన్న కార్యాలయల లోకి జర్నలిస్టు రాకుండా ఉండాలంటే ఈ రకమైన జర్నలిస్టుపై అసత్య ప్రచారం చేసి జర్నలిస్టుల పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్న ప్రాజెక్ట్ అధికారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వార్త కథలు రావడంతో ఇంకొకసారి వార్తలు రాయకుండా ఉండాలంటే ఆ చెట్టు కింద చేసే అంగన్వాడి టీచర్లతో ర్యాలీ తీసి వాస్తవాలను అబద్దాలుగా సృష్టించే ప్రయత్నం చేస్తు, జర్నలి స్టుల భార్యాభర్తల మధ్య చిచ్చు పెడుతూ సం సారం విడదీసే విధంగా చేస్తున్న సిడిపిఓ సరిత పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాండ్ల రాజశేఖర్, ప్రమోద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, పోశెట్టి, రవీందర్,సోషల్ మీడియా కన్వీనర్ డి యోగేష్ , జిల్లా కార్యదర్శి హనుమాన్లు, జిల్లా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# టి - వాలెట్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలి

- అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్



**ములుగు ప్రతినిధి, జూన్ 26(జనంసాక్షి) :** మీసేవ నిర్వాహకు లందరూ టి – వాలెట్ మొబైల్ యాప్ గురించి ప్రజల్లో అవగాహన పెంచాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మీసేవ, ఆధార్ సాంకేతిక సమస్యల పై అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గవర్నమెంట్ మొబైల్ యాప్స్ అయినటువంటి టి – వాలెట్ , టి – యాప్ ఫోలివ్ ఆప్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. త్వరలో 15 రకాల ధరణి సర్వీసులు మీ సేవలో పొందుపరుస్తారని తెలిపారు. మీసేవ అంటే ఒక బ్రాండ్ అని దానిని చెడగొట్టేలా ఎవరు వ్యవహరించకూడదని అన్నారు. కొంతమంది మీసేవ నిర్వాహకులు ఫిక్స్ రేటు కంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తున్నారని మా దృష్టికి వస్తే అట్టి మీసేవ సెంటర్ పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ ధరణిలో నీ 33 మోడ్యుల్స్ గురించి, ధరణి పోర్టల్ పొందుపరిచే/ జతచేసే డాక్యుమెంట్స్ గురించి వివరంగా వివరించారు. వచ్చే నెల నుండి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా పేమెంట్ చేసే విధంగా సర్వీసులు అప్డేట్ అవుతున్నాయని, ప్రతి మీసేవ సెంటర్లో మీసేవ సర్వీసుల ధరల పట్టిక కలర్స్, తగిన ఫ్లెక్సీలు మీ సేవలో, పవర్ బాకప్, కుర్చీలు, పరిష్కారం కాల్ సెంటర్ 1100, ఈడిఎం, తాహసిల్దార్ మొబైల్ నెంబర్ తప్పకుండా డిస్ప్లే లో పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో టి ఎస్ టి ఎస్ మేనేజర్ విజయ్, టిఎస్ ఆన్లైన్ మేనేజర్ రాకేష్, 9 మండల ల మీసేవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక పర్యటన



**భీమదేవరపల్లిబీజూన్26(జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలంలోని వంగర రంగయ్య పల్లె గ్రామాలలోని బుధ వారం డిపిఓ లక్ష్మీ రామ కాంతన్, డం పింగ్ యార్డు, పల్లెప్రకృతి వనాలను గ్రామపంచాయతీ రికార్డ్ బుక్స్ పరిశీలి ంచారు. పల్లెప్రకృతి వనం లో పెద్ద మె ుత్తంలో మొక్క లనుపెంచాలని, మధ్య భాగంలో వదలమాదిరిగా వచ్చే చెట్లను పెంచాలని, పంచాయతీ కార్యదర్శి సూచించారు.రానున్న వానా కాలంలో ప్రజలు విరివిగా ముక్కలు నాటాల నిసూచ నలు చేశారు. అసంపూర్తిగా ఉన్నప్రకృతి వనం పట్ల అసంతృప్తి వ్యక్తం పరిచి,సాధ్యమైనంత తొందరగా ప్రకృతి వనాన్నిసుందరంగా తీర్చిదిద్దుకోవాలనితెలియజేశారు. డంపింగ్ యార్డ్ లోచేపట్టిన కంపోస్ట్ ఎరువు కు సంబంధించి,తయారీ విధానం గురించి సంతోష ంవ్యక్తంపరి చారు. అనంతరం వంగర గ్రామ పంచాయతీ లో రికార్డ్స్ బుక్స్ పరిశీలించారు. ఈ కార్యక్ర కమంలోఎంపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి గుడికందుల పాల్గొన్నారు.

## ఉత్తమ పైలెట్స్ గా ఎంపికైన రాజేందర్,రవి



**రేగొండ,జూన్26(జనం సాక్షి)**108 అత్య వసర సేవ విభాగంలో అత్యుత్తమ సేవలు అందించినందుకుగాను పైలట్స్ రాజేం దర్,రవి లకు జిల్లా మేనేజర్ నరేష్ చేతుల మీదుగా బుధవారం ప్రశంసా పత్రాలు అందించారు.బెస్ట్ కిలోమీటర్ ఫర్ లీటర్ పారామీటర్స్ లో ప్రతిభ కనబరిచిన ందుకుగాను బెస్ట్ పైలెట్స్ గా ఎంపిక కాబ డినట్లు ఆయన తెలిపారు.కాగా దాదాపు 15 సంవత్సరాల నుండి విశేష సేవలు అందించినందుకు గాను ఈ అవకాశం ప్రోత్సాహకంగా ఉంటుందని, మునుముందు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తామని పైలెట్స్ తెలిపారు.

# అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆదర్శం

- అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా యువత చైతన్యం తో పని చేయాలి
- రాష్ట్రనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



జనగామ బ్యూరో, జూన్ 26( జనంసాక్షి ): జనగామ మం డ లం గానుపహాడ్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి యువనేత కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనంలో సాంఘిక బహిష్క రణ మరియు అవమానాలను ఎదుర్కొన్న అతని అనుభవం కుల వ్యవస్థ యొక్క అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలనే లోతైన సంకల్పాన్ని అతనిలో నింపిందని,వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, అతను విద్యాపరంగా రాణించాడని అన్నారు. విదేశాలలో చదువు పూర్తి చేసిన తర్వాత, 1920ల ప్రారంభంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి తిరిగి వచ్చారు. ఆ సమయంలో భారతీయ సమాజాన్ని పీడిస్తున్న సామాజిక అన్యాయాలు భీమ్‌రావ్ రామ్‌జీని కుల వివక్ష నిర్మూలన మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాల యాత్రను ప్రారంభించేలా చేశాయి. తగినంత రాజకీయ ప్రాతినిధ్యం మాత్రమే అంటరానివారి సామాజిక స్థితిని సంస్కరించగలదని బాబాసాహెబ్ అభిప్రాయపడ్డారు. కాబట్టి, అతను తన వార్తాపత్రికలు, సామాజిక-సాంస్కృతిక వేదికలు మరియు సమావేశాల ద్వారా అంటరానివారిని నిర్వహించడం ప్రారంభించాడని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా ప్రతి గ్రామం లో యువత చైతన్యం తో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ దాత బండిరాజుల తిరుపతమ్మ శంకరయ్య, డాక్టర్ రాజమౌళి, సర్వల నర్సింగరావు, గానుగుపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర యాదగిరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా,మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,మెడ శ్రీనివాస్, అలెటి సిద్దిరాములు, బొట్లా నర్సింగరావు,మాజీ ఎంపిటిసి తుపాకుల రాములు, చిర్ర హన్మంత రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గా అనిల్ ముదిరాజ్,ఉప సర్పంచ్ రెడ్డబోయిన రవీందర్, గొలుసుల దుర్గేష్, మచ్చ ప్రవీణ్, మొర్తల ప్రభాకర్,మాజీ సర్పంచ్ తాటి లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కూకట్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బబ్బూరి సంతోష్, చిటకోడూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కుడు వెంకటేష్, ఎదునూరి రవీందర్, మిద్దేపాక సిద్దులు,యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మారబోయిన ప్రకాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దడిగ సంపత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డబోయిన నరసయ్య,బండ సిద్ధప్ప, గట్టయ్య,రెడ్డబోయిన మధు,రెడ్డబోయిన శంకరయ్య, బొంగోని యా శివాజీ, రాజు,రమేష్,సంపత్,సందీప్ అరవింద్, మల్లయ్య, ఎల్లయ్య, గట్టయ్య, పర్వతాలు, ఉల్లెంగుల మధు,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వం



### న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్

**వరంగల్ ఈస్ట్, జూన్ 26 (జనం సాక్షి)** గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేసి ప్రజాస్వామ్య ప్రేమికునిగా ఫోజులు కొడు తున్నదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ విమర్శిం చారు .నగరంలోని , ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ రోడ్డు ప్రాంతంలోని విద్యానగర్ లో జరిగిన కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ 49 సంవత్సరాల క్రితం నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం తన ప్రభు త్వాన్ని కాపాడుకోవడానికి దేశంలో ఎమర్జెన్సీ పెడితే మోడీ ప్రభుత్వం నేడు హిందుత్వ బ్ర ాహ్మణీయ ఫాసిజాన్ని అమలు చేస్తూ భారత రాజ్యాంగం స్థానంలో మనువాద రాజ్యాం గాన్ని ఏర్పాటు చేసేందుకు పూనుకు న్నదని ఆయన విమర్శి ంచారు. 18 విడత పాంర్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి 400 సీట్ల మెజారిటీతో అధికారంలోకి రావడానికి చేసిన ప్రయత్నం దుష్ట ప్రయత్నాన్ని దేశ ప్రజలు తిప్పి కొట్టారని ఆయన అన్నారు రాజ్యాంగపరంగా ఏర్పాటైన సంస్థలన్నీటిని తమ ప్రభుత్వ జేబు సంస్థలుగా మార్చుకున్నదని ప్రతిపక్ష పార్టీ నాయకుల మేధావుల ప్రజాస్వామిక వాదులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిందని ఆయన విమర్శించారు రాష్ట్రాల హక్కులు కాలరాస్తూ సమాఖ్య వ్యవస్థను రద్దు చేయడానికి చేసిన ఎత్తులు ప్రజలు గమనించారని ఆయన అన్నారు రాబోవు రోజుల్లో ప్రజల ప్రజాస్వామ్య హక్కులను జాతుల స్వయం నిర్ణయాధికార హక్కులను కాపాడుకొనుటకు జరిగే పోరాటాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపుని చ్చారుఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు గంగుల దయాకర్ పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ లు ప్రసంగించారు.ఈ జనరల్ బాడీ లో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు జక్కుల తిరుపతి గట్టి కృష్ణ పి వై ఎల్ జిల్లా నాయకులు గంధ్రతి హరిబాబు ఇనుముల కృష్ణ రంజిత్ అక్బర్ అమర్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చొరవ తో ఆలయాల నిర్మాణానికి మంత్రి గ్రీన్ సిగ్నల్





**భైంసా జూన్ 26 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా. ముధోల్ నియోజకవర్గం లోని దేవాలయాల అభివృద్ధి కొరకు స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముధోల్ నియోజ కవర్గంలో 8 ఆలయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పనులు ప్రారంభమయ్యేటట్లు చూడాలని సంబంధిత శాఖ కమిషనర్ కు మంత్రి అఫీషియల్ నోట్ విడుదల చేశారు. భైంసాలోని మార్కండేయ ఆలయం, మన్మధ గ్రామంలోని రామాలయం, పుస్పూర్ గ్రామంలోని భీమన్న టెంపుల్, సింగన్ గావ్ గ్రామంలోని మహాలక్ష్మి టెంపుల్ , మల్లన్న టెంపుల్ లోకేశ్వరం, పెద్దమ్మ టెంపుల్ కామో ల్, బీరప్ప టెంపుల్ బాసర,దృపతి మాత టెంపుల్ తానూర్ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

## జీవ ఎరువుల వినియోగంతో నేల ఆరోగ్యం పదిలం



**పెంబి, జూన్ 26 ,జనంసాక్షి** :మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక దిగుబడులు సా ధించాలనే తాపత్ర యంలో ఇబ్బడి ము బ్బడిగా రసాయన ఎరువులు వాడు తు న్నారు. తద్వారా భవి ష్యత్తులో నేలలు చౌడు బారిపోయే అవకా శాలు అధికంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. బుధ వారం రోజున తాటిగూడ లో రైతులతో సమావేశమై వివిధ వానాకాలం పంటలలో ఎరువుల యాజమాన్యం పై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఏ.ఓ మాట్లాడుతూ వ్యవసాయం లో జీవ ఎరువులు మరియు జీవ పురుగు మందుల వినియోగాన్ని విధిగా పెంచాలని రైతులను కోరారు. నేలలో కరగని రూపంలో ఉన్న భాస్వరం ఎరువులను కరిగించి మొక్కకు పనికొచ్చే విధంగా చేయగల పాస్ఫరస్ సాల్యూబులైజింగ్ బాక్టీరియాను ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా వాడాలని సూచించారు. ఎకరానికి ఒక లీటరు మందును 25 నుండి 30 కిలోల ఇసుకలో కలిపి నేల పై చల్లుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్, ట్రైబల్ ఎఫ్.పి.ఓ చైర్మన్ టికజీ, మరియు రైతులు పాల్గొన్నారు

# మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

**•పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**
**• సిఐటియు నాయకులు ఉప్పలయ్య**



**వరంగల్ ఈస్ట్, జూన్ 26 (జనం సాక్షి)** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎం ప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) గూడెల్లి ఉప్పలయ్య జిల్లా అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల తమ సమస్యల పరిష్కారం కోసం ఏకశిలా పార్కు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ధర్నా ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత ఐదు నెలలని ఆరు నెలలు కొన్ని ప్రాంతాల్లో ఆరు నుండి 12 నెలల వరకు ఇంకో కొన్ని ప్రాంతాలలో వేతనం పెండింగ్ వేతనాలు ఉన్నాయని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పారిశుద్ధ్య మంచినీటి సరఫరా కరెంటు నిర్వహణ చెట్ల పెంపకం అనేక పనులు నిమగ్నమై పంచాయతీ సర్పంచుల పాలన పూర్తయిన కూడా ఇప్పటికి కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేయడం జరుగు తుంది కానీ పెండింగ్ పడిన వేత నాలను మా త్రం ఎవరు కూ డా చె ల్లి ం చట్లే దు రాష్ట్రంలో పం చా యతీరాజ్ కమిషనర్ కా నుండి కింది స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు ఎవ రికి కూడా వేతన ఆగకుండా ప్రతినెల వేత నాలు చెల్లిస్తున్నారు కానీ కింది స్థాయిలో ప్రతి నిత్యం పారిశుధ్యం పనులు చేయుచున్న సిబ్బంది పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వేతనాలు ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు గ్రామపంచాయతీ కార్మికుల అప్పుల పాలవుతున్నారు వారి పరిస్థితి దుర్భరంగా ఉందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ పడిన బకాయి వేతనాలు వెంటనే పూర్తిగా చెల్లించాలని 51 జీవో సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని ఆలోపు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన విధంగ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లు లను సహాయ కార్యదర్శిగా నియమించాలని ఉద్యోగులందరికీ ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని దహన ఖర్చులకు రూపాయలు 10000 నుండి 20000 పెంచాలని పిఏఫ్ ఈ ఎస్ఐ అమలు చేయాలని ఆదివారం పండుగ సెలవుల యధాతతంగా కొనసాగించాలని కోరారు కార్యక్రమంలో సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కర రామస్వామిజిల్లా అధ్యక్షులు గూడెల్లిఉప్పలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాషి అశోక్ జిల్లా నాయకులు ఈదునూరు కాశీ సాయిలు అందే విజయ్ కుమ్మరి రాజు ధర్నా పెల్లి రాజు ఎన్ రామచందర్ పుట్టపాక రాజేందర్ బానుతి లక్ష్మణ్ ఉస్మాన్ గజ్జల మౌనిక తాటికాయల పద్మ హైమ తదితరులు పాల్గొన్నారు

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**వరంగల్ ఈస్ట్, జూన్ 26 (జనం సాక్షి)** మాదక ద్రవ్యాల దుర్వి నియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మహిళలు పిల్లలు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం పర్యవసానాలు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి పురుషోత్తమరావును కలిసిన రాందేవ్

**వరంగల్ ఈస్ట్, జూన్ 26 (జనం సాక్షి)** మాజీ మంత్రి తక్కలపల్లి పురుషోత్తమరావును బుధవారం వరంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసి రాందేవ్ కలిశారు. 1989 నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటున్నటువంటి, కార్పొరేటర్ గా పోటీ చేసినటువంటి రాందేవ్ కు సీఎం రేవంత్ రెడ్డి ఏదైనా నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని పురుషోత్తం రావు లేఖ ద్వారా వివరించినట్లు రాందేవ్ తెలిపారు. మధ్య విమోచన ప్రచార కమిటీ డైరెక్టర్గా ఉన్నటువంటి రాందేవ్ కు సముచిత స్థానం కల్పించాలని కోరినట్లు వివరించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మహిళలు పిల్లలు దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం పర్యవసానాలు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎబివిపి ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయ వంతం

## జిల్లా కన్వీనర్ శివకుమార్



**నిర్మల్ బ్యూరో, జూన్26,జనంసాక్షి,** ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఏబీవీపి ఆధ్వర్యంలో విద్యా సంస్థలు బంద్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఏబీవీపీ ఇందుర్ విభాగ్ కన్వీనర్ చంద్రగిరి శివ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమై 15 రోజులైతున్న ఇప్పటికీ పాఠశాలలో బుక్స్ యూనిఫామ్స్ అందజేయలేదు కానీ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్న యజమాన్యాల పైన చర్యలు తీసుకోవడడం లేదని ఆరోపించారు.. ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్నేషనల్ పాఠశాలలో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని. మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకత ̆వకాల పైన విచారణ జరిపి నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. . అదేవిధంగా ప్రభుత్వం గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దినేష్, దీపక్, జీవన్, మనోజ్, నరేందర్ నితీష్, ఆకాష్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్

**స్టేషన్ ఘన్పూర్ , జూన్ 26 , (జనం సాక్షి) :**డివిజన్ కేంద్రంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యా సంస్థలు బంద్ చేసారు. ఏబీవీపీ స్టేషన్ ఘనపూర్ మండల కన్వీనర్ పసునూరి సందీప్ కుమార్ మాట్లా డుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల బంద్ కు పిలుపు నిచ్చిందని అన్నారు. సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుంచి అధికారులకు వినతి పత్రాలు అంద జేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగరకార్యదర్శి గోనెల రాజు,భరద్వాజ్, ప్రణయ్,నవీన్ కుమార్,ప్రకాష్, ప్రణయ్, సుభాష్ , అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠంగా మారిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్



## విజయం సాధించిన కెమెరామెన్ 11 జట్టు

**వరంగల్ ఈస్ట్, జూన్ 26 (జనం సాక్షి)** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్-మీట్ 2024 లో భాగంగా ఆర్ట్స్ కాలేజ్ లో ఈరోజు ఉదయం క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. కెమెరామెన్స్-11 %జ/ం% యంగ్ ఎలక్ట్రానిక్ మీడియా జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న యంగ్ ఎలక్ట్రానిక్ మీడియా జట్టు, 15 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసింది. ఓపెనర్ గా బరిలోకి దిగిన తిరుపతి 38 బాల్స్ లో 56 పరుగులు సాధించి నాటౌట్ గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కెమెరామెన్స్-11 జట్టు 9 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసి ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించారు. 17 బాల్స్ ఎదుర్కొని 39 రన్స్ చేసి 1 వికెట్ తీసిన మున్నా కెమెరామెన్స్ 11 జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్/బెస్ట్ బ్యాట్స్ మెన్ గా తిరుపతి. ఇతర విభాగాలకు సంబందించి ఎంపైర్లు, క్రీడా నిర్వాహకులు పూర్తి వివరాలు ప్రకటించనున్నారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకరపు శ్యాం, బొడిగె శ్రీను,జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లుభరత్,దిలీప్,శ్రీకాంత్, నయీంపాషా, జర్నలిస్టు నేతలు గడ్డం రాజిరెడ్డి, బీఆర్ లెనిన్, కక్కెర్ల అనిల్ కుమార్, గడ్డం కేశవమూర్తి, మస్కపురి సుధాకర్, స్టాఫ్ రిపోర్టర్లు, బ్యూరోలు, జర్నలిస్టులు, కెమెరామెన్లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**భైంసా జూన్ 26 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని డ్రగ్స్ డే సందర్భంగా విద్యార్థులచే పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన ర్యాలీ నిర్వహించారు పట్టణ పోలీస్ స్టేషన్ నుండి విద్యార్థులచే నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ విద్యార్థులచే నినాదాలు చేస్తూ బస్టాండ్ సమీపన అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా పట్టణ సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను సరదా కోసం ప్రయత్నం చేసి వాటికి బానిసగా మారుతున్నారు గంజాయి ఎవరైనా అమ్మిన కొన్నచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరు గంజాయి కి అలవాటు పడవద్దని దాని వలన కొన్ని కుటుంబాలు నాశనం అవుతున్నాయని తెలియజేశారు మత్తువైపు యువత దూరంగా ఉండాలని కోరారు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాలు విక్రయాలు పాల్పడే వారి సమాచారం ఇవ్వాలని కోరారు గత మూడు నెలల నుండి గంజాయి విక్రయించే వారిపై





మూడు కేసులయ్యాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

జనంసాక్షి

## కాటారం మండలంలో బంద్ విజయవంతం ..ABVP



**కాటారం జూన్ 26 జనం సాక్షి** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఏబీవీపీ భూపాలపల్లి నగర కార్యదర్శి రాజా బాబు ఆధ్వ ర్యంలో కాటారం మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యారంగ సంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలం లో ఉన్న తోటి కార్యకర్తలు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల విద్యారంగం పట్ల మొండి వైఖరి చూపిస్తుందని వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఎంఈఓ డీఈవో పోస్టులను భర్తీ చేయాలని సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను అందజే యాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## యువత మాదాక ద్రవ్యలకు బానిస కావద్దు

పెంబి, జూన్ 26,జనంసాక్షి,:యువత మాదాకా ద్రవ్యలకు, డ్రగ్స్ కు బానిస కాకూడదని పెంబి Si శంకర్ అన్నారు. బుధవారం మాదాక ద్రవ్య నిరోధక వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల లో అలాగే బస్టాండ్ ఆవరణలో ర్యాలీ నిర్వహించి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. యువత చెడు మార్గం లో పోకుండా సన్మార్గంలో వెళ్లాలన్నారు. ఈ సిబ్బంది భీమరాజు, నవీన్, దాౖనాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భైంసా మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**•ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**భైంసా జూన్ 26 (జనం సాక్షి)**నిర్మల్ జిల్లా,భైంసా... భైంసా మండలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. బుధవారం ఎంపీపీ అబ్దుల్ రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారీ వర్షాలతో సిరాల ప్రాజెక్టు దెబ్బ తిందని గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో, ప్రస్తుత ఇరిగేషన్ మంత్రి దగ్గరికి పలుమార్లు వెళ్లడంతో 9 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆరు నెలల్లో ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో ప్రజలకు వ్యాధుల ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల వ్యవస్థ బాగుండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమావేశంలో సభ్యులు పలు అంశాలను ప్రస్తావించగా ప్రమాదవశాత్తు ఉన్న విద్యుత్ తీగలను తక్షణమే సరి చేయాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ కనెక్షన్లను ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో తగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఎంపీపీ, ఎంపిటిసిల పదవీకాలం ముగిస్తున్న తరుణంలో ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించిన వారిని అభినందించ డంతో పాటు, మరోసారి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై సేవలం దించాలని ఆకాంక్షించారు. సమావేశంలో జడ్పిటిసి దీప సొలంకి భీమ్రావ్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో విద్యాధికారి సుభాష్ఎంపి పి నర్సారెడ్డి ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జూన్26,జనంసాక్షి,,** నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుం టున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని, దీని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిని గుర్తించి బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడకుండా యువతకు కుటుంబ సభ్యులు అవగాహనా కల్పించాలని అన్నారు. మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామీణ, పట్టణ ప్రాంతాలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత మత్తు పానీయాలు, సిగరెట్లు, గుట్కాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పౌరులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా మాదక దవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మదకద్రవ్యాల అమ్మకం, రవాణా, వాటి మూలాలు ఎక్కడున్నాయనే వాటి పైన ఉక్కు పాదం మోపుతామన్నారు. మాదకద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసిన వెంటనే పోలీస్ శాఖ నెంబర్ 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను తమ బాధ్యతగా భావించి చదువుకునే యువత మత్తుకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు**



**వరంగల్ ఈస్ట్, జూన్ 26 (జనం సాక్షి)** ప్రపంచ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినం పురస్కరించుకొని ఏ వి వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కళాశాల నుండి ర్యాలీ నిర్వహించి హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు ఏవివి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలను ఆకర్షించే విధంగా ఫ్లక్ కార్డ్స్ ను పట్టుకొని ర్యాలీలో హైలెట్ నిలిచారు వీరిని అనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా పోలీసు యంత్రాంగం అభినందించారు. అనంతరం కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తుమందులకు బానిసవై తమ జీవితాలను మరియు తల్లిదండ్రుల ఆశయాలను నిర్వీర్యం చేయకూడదని ,తమ లక్ష్యంపై గురి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా అందరూ సంతోషంగా ఉంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులతో పాటు సీనియర్ ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటీర్లు ఫయాజ్, రామ్ చరణ్, వివేక్ ,అరుణ్ ,కార్తికేయ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు ఎవరు బానిసలు కావద్దు : సివిల్ కోర్ట్ జడ్జి సరిత




**తొర్రూర్ టౌన్ జూన్ 26 (జనం సాక్షి)** మాదకద్రవ్యాలకు ఎవరూ బానిసలు కావద్దని సివిల్ కోర్ట్ జడ్జ్ మట్ట సరిత విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది .అనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానో పాధ్యాయులు జెల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సివిల్ కోర్ట్ జడ్జ్ సరిత మాట్లాడుతూ మాదకద్రవ్యాలను వాడడం వలన మానసిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని ఆమె పేర్కొన్నారు. శరీరంలోని ప్రతి అవయవం పై ప్రభావాన్ని చూపి వాటి యొక్క క్రియలను నిర్వీర్యం చేస్తాయని ఆమె తెలి యజేశారు. విద్యార్థి దశలోనే ఎంతో మంది మాదకద్రవ్యా లకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా చిన్న తనం లోనే మరణిస్తు న్నారని ఆమె తెలిపారు. మాదకద్రవ్యా లు వాడడం రవాణా చేయడం నేరమని, అలాంటి వారిని చట్ట పరంగా కఠినంగా శిక్షించడం జరుగు తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములు. నోడల్ అధికారి బుచ్చ య్య. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శిలు ప్రవీణ్ రాజు,రామకృష్ణ, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్



**బచ్చన్నపేట జూన్ 25 ( జనం సాక్షి)** కేంద్రంలో ఏర్పడినటువంటి బిజెపి ప్రభుత్వంలో కరీంనగర్ నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొంది కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి గా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కు మార్ ను బుధవారం వాస్వక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ఢిల్లీలో మంత్రి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఆయన తోపాటు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు .

# రైతులు నూతన శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకోవాలి



**తొర్రూరు రూరల్ - జూన్ 26(జనం సాక్షి)**రైతులు నూతన శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకోవాలితొర్రూరు రైతు ఉత్పత్తిదారుల సంస్థ మాటేడు వారి ఆధ్వర్యంలో సామూన్నతి సంస్థ హైదరాబాదు వారి సహకారంతో వ్యవసాయంలో నూతన పద్ధతులపై మాటేడు గ్రామంలోని సంస్థ ఫెర్టిలైజర్ షాపులో అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమూన్నతి సంస్థ రాష్ట్ర ఇన్పుట్స్ విభాగ అధిపతి మెండు శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ రైతులు మారుతున్న శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించుకొని పంటలలో అధిక దిగుబడులు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు ఎఫ్ పి ఓ ల అభివృద్ధి కోసం తమ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తుందని తెలిపారు . రైతులకు అవగాహన కార్యక్రమాలు శిక్షణలు భూసార పరీక్షలు తోపాటు మార్కెటింగ్ వ్యవస్థను మధ్య దళారీ వ్యవస్థ లేకుండా కల్పించడమే తమ లక్ష్యామని అన్నారు. తొర్రూరు రైతు ఉత్పత్తిదారుల సంస్థకు 5 లక్షల రూపాయల అప్పును ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా ఇన్చార్జి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఎఫ్ పిఓ ల ఆర్థిక అభివృద్ధి మా లక్ష్యమని ఎల్లవేళలా తమకు అందుబాటులో ఉంటానని మా సంస్థను ఉపయోగించుకోవాలని కోరినారు అంతే ఈ కార్యక్రమంలో సమున్నతి సంస్థ కళ్యాణి హారతి పార్థు ప్రియ మైఖేల్ ఉత్పత్తిదారుల సంస్థ సంస్థ చైర్మన్ ఎం కృష్ణమూర్తి వైస్ చైర్మన్ కుంభ వెంకట్ రెడ్డి డైరెక్టర్లు దీకొండ వీరన్న అని రెడ్డి మధుసూదన్ రెడ్డి గూడెల్లి వెంకన్న ఎం సోమయ్య ఆదర్శ రైతులు దీకొండ బిక్షపతి అనిల్ హరీష్ జకరయ్య భగవాన్ సింగ్ శ్రీకాంత్ కొమరారెడ్డి ఎస్ శ్రీను ఓ రాములు నగేష్ వీరయ్య లక్ష్మణ్ సింగ్ 50 మంది రైతులు పాల్గొన్నారు

# ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభం

## వినియోగదారులకు అందుబాటులో మరో సీఎస్పీ

## ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలి -ఎస్బిఐ మేనేజర్ ఈశ్వర్

**బయ్యారం, జూన్ 26(జనంసాక్షి):**మండల కేంద్రంలో నిత్యం బ్యాంకు లావాదేవీలకై వందలాది మంది ఖాతాదారులు మారుమూల ప్రాంతాల నుండి వస్తూ ఉన్న క్రమంలో రద్దీ దృష్ట్యా ఇప్పటికే ఉన్న సీఎస్పీ లు సరైన మొత్తంలో నగదు ను వినియోగదారులకు అందించే క్రమంలో ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఎస్బిఐ బయ్యారం అనుసంధాన బ్యాంకు నుండి బయ్యారం మెయిన్ రోడ్డు సమీపంలో ఇర్సులాపురం వెళ్లే ఆటో స్టాండ్ ప్రక్కన గల మనసేవ కేంద్రం సారధ్యంలో మరో సీఎస్పీ ను మండల ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.కాగా బుధవారం ఈ నూతన కేంద్రాన్ని ఎస్బిఐ బయ్యారం మేనేజర్ ఈశ్వర్ చేతుల మీదుగా పేపాయింట్ మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మనోజ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.అనంతరం బ్యాంకు మేనేజర్ ఈశ్వర్ ను శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సీఎస్పీ ఆపరేటర్ విజయ్ కు అభినందనలు తెలియజేశారు. ఖాతాదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ప్రధాన కూడాలి లో సీఎస్పీ కేంద్రం ఉందని ఈ అవకాశాన్ని ఎస్బిఐ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



ఎన్నో అవంతరాలు ఎదుర్కొని బయ్యారం మండల కేంద్రం లో సీఎస్పీ ఏర్పాటు విషయంలో తనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సీఎస్పీ కేంద్రం ఏర్పాటుకు దోహదపడిన పే పాయింట్ కో ఆర్డినేటర్ మనోజ్ ను శాలువా తో సత్కరించి సీఎస్పీ ఆపరేటర్ విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బయ్యారం సిబ్బంది, పలువురు ఖాతా దారులు పాల్గొన్నారు.

# ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు



## •నేటి యువత మాదకద్రవ్యాలు అలవాటు పడి బానిసలు కావద్దు

## •ముల్కనూర్ ఎస్సై సాయిబాబ

**భీమదేవరపల్లిబీజూన్26(జనం సాక్షి)** యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బానిసలు కావొద్దని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు సూచించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో బుధవారం పోలీస్ సిబ్బంది వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య సురక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటి యువతరాన్ని పొగాకు మద్యం గంజాయి కోకైన్ లాంటివి యువతను మత్తులో ముంచేస్తున్నాయి. గుట్కా పొగాకు మద్యం గంజాయి వాటి వల్ల ప్రాణహాని కలుగుతుంది. చిన్న వయసు నుంచే మాదకద్రవ్యాలు సేవిస్తూ అనారోగ్యానికి గురై తల్లిదండ్రుల కన్న కలలను కన్నీళ్లుగా మారుస్తున్నారు. పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని తెలిపారు.యువత డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని వివరించారు. వీటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఎవరైన మాదకద్రవ్యాలు స్వీకరించినా,రవాణా చేసినా, విక్రయాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూబీనీ,కేఎల్ఎన్ స్వామి, ఎం శ్యామల,ఎస్ స్వరూప,పోలీసు సిబ్బంది వైద్య సిబ్బంది ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

# పెండింగులో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలి

## ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాజ్ కుమార్



**చిట్యాల జూన్ 26 (జనంసాక్షి)** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఏబీవీపీ వర్కింగ్ కమిటీ మెంబర్ వేల్పుల రాజ్కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఏబీవీపీ నగర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యారంగ సంస్థలను స్వచ్ఛందంగా బంద్ చేయించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల, విద్యారంగం పట్ల మొండి వైఖరి చూపిస్తుందని వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు ,ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చత్రపతి సాహు మహారాజు జయంతి వేడుకలు



**చిట్యాల జనవరి 26 (జనంసాక్షి)** మండల కేంద్రంలో బుధవారం ఏవైఎస్ ఆధ్వర్యంలో చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పాల్గొని ఛత్రపతి సాహు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి అవకాశాల కోసం రిజర్వేషన్లు కల్పించి, సామాజిక న్యాయానికి పునాది పునాదులు వేసిన మొట్టమొదటి భారత దేశపు చక్రవర్తి, రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ నాయకులు, పుల్ల ప్రదీప్, రాజమౌళి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాధక ద్రవ్యాల పై విద్యార్థులతో పోలీసుల అవగాహన ర్యాలీ

**భీమిని జూన్ 26 జనం సాక్షి** భీమిని ,మిని పోలీసులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భీమిని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు మాదకద్రవ్యాలను వినియోగించడం వల్ల కలిగే ప్రమాదాలను స్లోగన్ల రూపంలో వినిపిస్తూ ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల పై అవగాహన పెంచుకోవాలని ఎస్సై విజయ్ కుమార్ అన్నారు. ర్యాలీ అనంతరం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకొని మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇప్పటినుంచే క్రమశిక్షణతో మెదిలితే భవిష్యత్తులో మంచి మనసులుగా సమాజంలో పేరు పొందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి ఉపాధ్యాయులు పోలీసులు ఏ ఎస్ ఐ తిరుపతి పోచమల్లు రాజ్ కుమార్ సుధీర్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యం అందించాలి

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం



కాటారం, జూన్ 26, జనం సాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని కేంద్ర బృందం సభ్యురాలు డాక్టర్ అనురాధ పేర్కొన్నారు. బుధవారం ఆ కారం ప్రదగురించి ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందం పరిశీలించింది. ఆరోగ్య కేంద్రంలో వివిధ భాగాలలో సందర్శించి అందుతున్న సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డా అనురాధ మేడోజు, డా పర్వీన్ సుల్తానా, డిఎంహెచ్ఓ మధుసూదన్, డిప్యూటీ డిఎంహెచ్వో కొమరయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డా శ్రీదేవి , డా ఉమా, డా ప్రమోద్ కుమార్, డా నాగరాణి, మండల మెడికల్ ఆఫీసర్ డా మౌనిక, డిపిఓ చిరంజీవి, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ భాను ప్రకాష్, ఎస్ హెచ్ఓ నిర్మల, హెచ్ వి పద్మావతి, సరళ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# ఆదివాసుల మధ్య చిచ్చు పెట్టవద్దు

**కడెం:జూన్ 26(జనం సాక్షి )**అటవీ అధికారులు ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టవద్దని రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్, సలహాదారు అంకుశ్ రావులు అన్నారు. బుధవారం మండలంలోని నచ్చన్ నెలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోండ్ గుడలో సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్నెళ్ళు గా గోండు గూడ వాసులు పోడు వ్యవసాయం చేస్తున్న భూములను రీ లొకేషన్ పేరిట రాంపూర్, మైసంపేట్ వాసులకు కేటాయించి ఆదివాసుల మధ్య గొడవలకు దారి తీసారన్నారు. పోడు వ్యవసాయం చేస్తున్న తమకు భూములు పట్టాలిచ్చిన తర్వాత వారికి భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు. అటవీ అధికారుల తీరుకు నిరసనగా పోడు భూములను దున్ని సాగుకు సిద్ధం చేశారు.తమ భూములు తమకు అప్పగించాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు., వెద్మ లక్ష్మణ్, అమృత్ రావు, నాగోరావు, రవీందర్, పరుశురాం, గెడం తుకారాం, తదితరులున్నారు.

# నిరుపేదల నేస్తం మా పెద్ది వెంకటనారాయణ





**భీమదేవరపల్లి:జూన్ 26(జనంసాక్షి)** ఆప దలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ దాతృత్వం చాటుకుంటున్న. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ. ఆయన గత కొంత కాలంగా పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. భీమదేవరపల్లి మండ 'లంలోని వ్యాప్తంగా బీద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. బుధవారం మండ లంలోని కొప్పూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన చీకట్ల సురేందర్,కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం. కుదురుపాక కొమరమ్మ, కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందజేసి, దాతృత్వాన్ని చాటుకు న్నారు. ఈ సందర్భంగా పెద్ది వెంకటనా రాయణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మం డల వ్యాప్తంగా ఆర్థికంగా, సామాజికంగా,వెనుకబడిన కుటుంబాలకు,ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మండ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమురవెల్లి శేఖర్ గుప్తా,ఊస కోయిల ప్రకాష్ , కొప్పూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గట్టు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొయ్యడ జనార్ధన్,ఆడెపు వెంకటయ్య,తూముల రాజమౌళి,గడిపె మొగిలి, కొమ్ముల రవీందర్, కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం

## డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం



**కాగజ్ నగర్ రూరల్:26జూన్ (జనం సాక్షి)**అంతర్జాతీయ మారక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చింతలమానెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కేజీబివి స్కూల్ నందు మారకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్య క్రమం విద్యార్థులతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు,పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో మంచి భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాలలో పట్టణాలలో యువతి యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు మరియు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మారకద్రవ్యాల విషయములో ఎంత పెద్దవారున్న ఉపేక్షించేది లేదన్నారు, మాదకద్రవ్యాల అలవాట్ల వల్ల కలిగే దుష్పరిణామాల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

# మారకద్రవ్య నిర్మూలనపై అవగాహన సదస్సు

**జైనథ్ జనం సాక్షి జూన్ 26**జైనథ్ మండలంలో నీ లక్ష్మీపూర్ గ్రామంలో జైనథ్ ఎస్సై వారి బృందంతో మారకద్రవ్యాల నిర్మూలన ఎలా చేయాలి యువత మద్యానికి డ్రగ్స్ కు బానిసలు అవ్వదని చిన్న వయసులోనే యువకులు చెడు మార్గంలో నడుస్తున్నారని మార్పు ద్రవ్యాల వలన ఆరోగ్యం చెడిపోతుందని గంజాయి ఎవరి దగ్గరైనా ఉంటే ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని పం డిస్తే తమకు సమాచారం ఇవ్వాలని లక్ష్మీపూర్ గ్రామంలో మారక ద్రవ్యాల నిర్మూలన సదస్సులో ఆయన తెలియజేశారు ఈ సదస్సులో జైనథ్ ఎస్సై పురుషోత్తం ఆయన బృందంతో పాటు లక్ష్మీపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ గాజంగుల స్వామి వార్డ్ మెంబర్ యాసపు శంకర్ గ్రామ కరోబార్ అశోక్ యువకులు గ్రామ పెద్దలుఈ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్డిఎల్ యంత్రాలతోనే నిర్దేశించిన లక్ష్యాలు

## ఎస్ఆర్పి 3,3ఏ గని మేనేజర్,డివైజియం ఎస్.సంతోష్ కుమార్

**నస్పూర్, జూన్ 26, (జనంసాక్షి).** భూగర్భ గనులలో ఎస్డిఎల్ యంత్రాలతోనే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలుగుతామని ఎస్ఆర్పి 3,3ఏ గని మేనేజర్,డివైజిఎం ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 3,3ఏ గనిలో బొగ్గును వెలికి తీసేందుకు ఆరు నూతన ఎస్డిఎల్ యంత్రాలు రావడంతో అందులో రెండు ఎస్జీఎల్ యంత్రాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అండర్ గ్రౌండ్ లోకి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా గని మేనేజర్,డివైజిఎం ఎస్.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఉత్పత్తి సాధనలో కలిసికట్టుగా రక్షణతో కూడిన విధులను నిర్వహిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో రక్షణాధికారి శ్రీధర్,ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ మురళి చౌదరి,సంక్షేమ అధికారి గౌస్ పాషా,ఫిట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్,సాయి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్




## అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలి

**కొత్తగూడ జూన్ 26 జనంసాక్షి:**ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,ప్రయివేటు పాఠశాలలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో ఉన్న పాఠశాలల బంద్ విజయవంతం చేయడం జరిగిందని ఏబీవీపీ పూర్వ జిల్లా కన్వీనర్ పాకాల మునిందర్ అన్నారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై విద్యా శాఖ అధికారుల నిఘా ఉండాలని, మౌలిక సదుపాయాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలలో అక్రమంగా అధిక ఫీజులు వసులు చేస్తున్న యాజవ ాన్యం పై తక్షణమే చర్యలు తీసుకో వాలని, నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు పాఠశాలలలో బుక్స్,యూనిఫామ్ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుతమధ్యాహ్న భోజనం లో నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏబీవీపీ జిల్లా గూడూరు తదితరులు పాల్గొన్నారు .

# శాంతి నగర్ గ్రామం లో డ్రగ్స్ పై అవగాహన సదస్సు




**నూగూర్ వెంకటాపురం జూన్ 27(జనం సాక్షి ):-**వెంకటాపురం మండలం కేంద్రంలో బి సి మర్రిగూడెం పంచాయతీ పరిధిలో గల శాంతినగర్ గ్రామంలో డ్రగ్స్ కి యువత ఎక్కువగా బానిస అవుతున్నారు అనే అంశం పై కాఫేడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సీఐ బండారు కుమార్ ఎస్సై తిరుపతి పాల్గొన్నారు. సీఐ కుమార్ మాట్లాడుతూ గంజాయి కి యువత ఎక్కువగా బానిసై చెడు మార్గంలో నడుస్తున్నారని అన్నారు.అలాంటి వారు మీ గ్రామంలో ఎవరైనా ఉంటే మాకు తెలియచేయమని తెలిపారు.ఈసమావేశం లో ఎస్సై తిరుపతి మాట్లాడుతూ మీ గ్రామంలో ఏమి సమస్యలు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలిసి తెలుసుకోవటం జరిగింది. తల్లి తండ్రులు మీ పిల్లలు ఎలా ఉన్నారు ఏం చేస్తున్నారు అని మీరు వారి పట్ల శ్రద్ధ చూపించాలని అన్నారు.మీ పిల్లలు చెడు మార్గంలో పోకుండా మీరు జాగ్రత్త గా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ యానిమేటర్స్ ఇందిరా,ఉషారాణి ,పద్మ ,ప్రశాంత్,నరేష్ ,గ్రామస్తులు 50 మంది పాల్గొన్నారు.

# కేటీపీపీలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బుధవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపో యింది. ప్రాజెక్టులో సాంకేతిక లోపం తలెత్తి బాయిలర్ ట్యూబ్ లీకేజీ కావడంతో 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికేంద్రం, 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కాగా స్థానిక కేటీపీపీలో రెండు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఒకేసారి నిలిచిపోవడం ఇదే ప్రథమమని, ఒక్కరోజు విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోతే సంస్థకు రూ.4 కోట్ల నష్టం వాటిల్లనుందని, విద్యుత్ ఉత్పత్తి తిరిగి కొనసాగాలంటే రెండు, మూడు రోజుల సమయం పడుతుందని స్థానిక అధి కారులు చెబుతున్నారు.

